# తొలి వెలుగు

బుధవారం,
26 జనవరి 2022

www.tolivelugu.com

హైదరాబాద్ డిజిటల్ డైలీ (వెబ్సైట్ విజిటర్స్‌కు మాత్రమే)


## డ్రగ్స్ @ 25000 కిలోలు



గాంధీనగర్, తొలివెలుగు: గుజరాత్‌లోని ముంద్రా పోర్టులో మరోసారి భారీఎత్తున మత్తుపదార్థాలు పట్టుబడ్డాయి. 25,000 కేజీల బరువున్న వెయ్యి పాపీ సీడ్స్ ప్యాకెట్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ. 3.5 కోట్లు ఉంటుందని చెప్తున్నారు. నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ఇచ్చిన సమాచారంతో..కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ముంద్రా పోర్టులోని సీబర్డ్ సీఎఫ్ఎస్ కంటైనర్ లో అమ్మోనియంసల్ఫేట్ బస్తాల కింద వీటిని దాచినట్లు తెలిపారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## మంత్రులకు పరాభవం



నాగర్ కర్నూల్, తొలివెలుగు: తెలంగాణలో మంత్రులకు అడుగడుగునా అవమానాలు ఎదురవుతున్నాయి. తాజాగా నాగర్ కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండల కేంద్రంలో మంత్రి హరీష్ రావు కాన్వాయిని బీజేపీ నాయకులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు బీజేపీ నేతలకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# నజర్!

## ఢిల్లీ పీఠంపైనే..!



### కేసీఆర్ ప్రధాని కావాలనుకుంటున్నారా?

### సంచలనం సృష్టిస్తున్న పీకే వ్యాఖ్యలు

రాజకీయాల్లో చాణక్యుడిగా పేరొందిన కేసీఆర్‌కు..ఆఖరికి ఆయన వ్యూహాలపై ఆయనకే నమ్మకం సన్నగిల్లిందా? అంటే అవుననే అభిప్రాయం రాజకీయ వర్గాలనుంచివినిపిస్తోంది. ప్రశాంత్ కిషోర్‌ను రంగంలోకి దింపడం.. ఆయన డైరెక్షన్‌లో కేసీఆర్ ముందుకెళ్తుండడం చూసి అనేక విశ్లేషణలుజరుగుతున్నాయి. పీకే ప్లానింగ్‌తోజాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించే ఆలోచనలో కేసీఆర్

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

**కాంగ్రెస్‌కు కేసీఆర్ ఆర్థిక సాయం?**
**అదే జరిగితే బీజేపీకి షాకే!**
**గులాబీ బాస్‌ను నిలవరించే పనిలో..!**
**అందుకేనా అవినీతిపై దృష్టి!**

హైదరాబాద్, తొలివెలుగు:

ప్రస్తుతం కేసీఆర్ కు బ్యాడ్ టైమ్ నడుస్తోందా? ఏది చేపట్టినా బూమరాంగ్ అవుతోందా..? సారు వ్యూహాలేవీ పారడం లేదా?





**జైలు జీవితం తప్పదన్న బండి**
**డీజీపీ ఎవరి ఫోన్ లిఫ్ట్ చేయరు!**
**సర్కార్ కనుసన్నల్లోనే పోలీస్ వ్యవస్థ**
**తెలంగాణలో ఎంపీలకే రక్షణ లేదు**
**అరవింద్‌పై దాడి ఖాకీ కనుసన్నల్లోనే!**

# జైలు ఖాయం

## కేసీఆర్ స్కాంలపై కేంద్రం ఫోకస్

ముఖ్యమంత్రి కేసీఆర్ స్కామ్ లపై కేంద్రం దృష్టి పెట్టిందన్నారు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్. ఆయనకు జైలు జీవితం తప్పదని హెచ్చరించారు. నల్గొండ బీజేపీ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు బండి. ఎంపీ అరవింద్ కారుపై జరిగిన దాడిపై స్పందిస్తూ..పోలీసుల కనుసన్నల్లో టీఆర్ఎస్ గూండాలు దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. డీజీపీ మహేందర్ రెడ్డి ఎవరి ఫోన్ లిఫ్ట్ చేయరని.. ప్రభుత్వం ఆయనకు ఫోన్ ఎందుకిచ్చిందో అర్థం కావడం లేదన్నారు బండి. పార్లమెంట్ సభ్యుడిపై దాడి జరిగిందంటే రాష్ట్రంలో పరిస్థితులు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చన్న ఆయన..శాంతి భద్రతలు గాడి తప్పాయని విమర్శించారు. ముఖ్యమంత్రి వెంటనే ఈ ఘటనపై స్పందించాలని..ఎంపీపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## రావత్.. పద్మవిభూషణ్

● పద్మ అవార్డుల ప్రకటన



న్యూఢిల్లీ, తొలివెలుగు:
కేంద్ర ప్రభుత్వం పద్మ అవార్డులపై ప్రకటన చేసింది. ఈమధ్యే హెలికాప్టర్ ప్రమాదంలో మరణించిన బిపిన్ రావత్ కు పద్మ విభూషణ్‌ను ప్రకటించింది. టెక్‌దిగ్గజాలు సత్యనాదెళ్ల, సుందర్ పిచాయ్‌లకు పద్మ భూషణ్ పురస్కారాలు దక్కాయి. తెలంగాణ నుంచి దర్శనం మొగిలయ్య, పద్మజారెడ్డి,రామచంద్రయ్యలను పద్మశ్రీ లు వరించాయి. ఏపీ నుంచి ప్రముఖ ప్రవచనకర్త గరికపాటి నర సింహారావుకు,సుంకర వెంకట ఆదినారాయణ,షేక్‌హసన్‌కు పద్మశ్రీదక్కింది. మొత్తం నలుగురికి పద్మ విభూషణ్ పురస్కారాలు దక్కగా.. 17 మందికి పద్మ భూషణ్, 107 మందికి పద్మశ్రీ వరించాయి.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## నా చావుకు కేసీఆరే కారణం!

### మరో నిరుద్యోగి ఆత్మహత్య!



మహబూబాబాద్, తొలివెలుగు:
పేద కుటుంబం..కానీ డిగ్రీ వరకు చదివాడు. ప్రభుత్వ ఉద్యోగంకొట్టాలని ఎంతో శిక్షణ పొందాడు. కుటుంబ సభ్యులను గొప్పగాచూసుకోవాలనిఆశపడ్డాడు. కానీ.. నోటిఫికేషన్ల జాడలేకపోవడంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మహబూబాబాద్ జిల్లా బయ్యారానికి చెందిన ముత్యాలసాగర్ ఖమ్మంలోని ఓకళాశాలలో డిగ్రీ పూర్తి చేశాడు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## రజాకార్లలాగా..!

● బండి సీరియస్..!

హైదరాబాద్, తొలివెలుగు:

నిజామాబాద్ జిల్లాలో ఎంపీ అరవింద్ వాహనంపై టీఆర్ఎస్ కార్యకర్తల దాడిని ఖండించారు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్. అరవింద్‌కు ఆయన ఫోన్ చేసి మాట్లాడారు. నిజామాబాద్ పోలీసుల వైఖరిని తీవ్రంగా తప్పుపట్టారు బండి. సీఎం కేసీఆర్ రజాకార్ లాగా వ్యవహరిస్తున్నారు మండిపడ్డారు. అన్ని శాఖలను గుప్పిట్లో పెట్టుకుని కేసీఆర్ క్రూరంగా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు సంజయ్. జిల్లా జిల్లాకు నిబంధనలు మారుతాయా? అని ప్రశ్నించారు. ఎంపీ ఫోన్ చేసినా పోలీసులు స్పందించకపోవడం దారుణమన్నారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## చంపేందుకు కుట్ర!

● కత్తులు, రాడ్స్‌తో వచ్చారు!



నిజామాబాద్, తొలివెలుగు:హౌస్ అరెస్టులు, కోవిడ్ రూల్స్ బీజేపీ నేతల కేనా అని ప్రశ్నించారు ఎంపీ అరవింద్. నందిపేట మండలం చిన్నయానంపల్లిలోపలుఅభివృద్ధి పనులను ప్రారంభించేందుకు వెళ్లారు ఆయన. అయితే.. అరవింద్ ను అడ్డుకునేందుకు టీఆర్ఎస్ కార్యకర్తలు ప్రయత్నించారు. దీంతో ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తనతో పాటు బీజేపీ కార్యకర్తలను హత్య చేసేందుకు టీఆర్ఎస్ కుట్ర చేసిందని ఆరోపించారు

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## వంతెనపై నుంచి..కారు!

● ఏడుగురి దుర్మరణం

ముంబై, తొలివెలుగు:మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వార్ధా జిల్లాలో జరిగిన ఈ ప్రమాదంలో ఏడుగురు మృతి చెందారు. వంతెన పైనుంచి కారు కింద పడిపోవడంతో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. యావత్‌మల్ నుంచి వార్ధాకు వెళుతుండగా అదుపు తప్పిన కారు వంతెన పైనుంచి కిందపడినట్లు స్థానికులు చెప్పారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## అమెజాన్.. అదేం మర్యాద?

ఢిల్లీ, తొలివెలుగు: ప్రముఖ ఈ కామర్స్ దిగ్గజం అమెజాన్‌కి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. అమెజాన్ ప్లాట్‌ఫారమ్‌లో భారత్ జాతీయ జెండాకి అవమానం జరిగిందని.. ఈ సంస్థని బ్యాన్ చేయాలన్నపోస్టులు వైరల్‌గా మారాయి. ఈ ప్లాట్‌ఫారమ్‌లో కొన్నికంపెనీలు త్రివర్ణ పతాకంతో ప్యాక్ చేసిన వస్తువులు అమ్మకానికి పెట్టాయి. చాక్లెట్లు,టీ మగ్గులు,

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# కొట్లాటా..గిరి గియ్..వస్తా!






కొడంగల్, తొలివెలుగు:
కొడంగల్ అభివృద్ధిపై టీఆర్ఎస్ నేతలకు సవాల్ విసిరారు టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి. ఆయన సమక్షంలో కోస్గిలో పార్టీ సభ్యత్వ నమోదు సమీక్ష సమావేశం జరిగింది. కొడంగల్ లోని ఒక్కో బూత్ లో హా500 సభ్యత్వాలు చేసిన కార్యకర్తలను సన్మానించారు. ఈ సందర్భంగా తాను మళ్ళీ కొడంగల్ నుంచే పోటీ చేస్తానని ప్రకటించారు రేవంత్. ఢిల్లీకి రాజు అయినా తల్లికి బిడ్డే.. అలాగే ఎంత ఎదిగినా కొడంగల్ బిడ్డనే అని ఎమోషన్ అయ్యారు. కొడంగల్‌లో 75వేల సభ్యత్వాలు చేసిన కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు రేవంత్. కొడంగల్

**కొడంగల్ ఎమ్మెల్యే పట్నంకు సవాల్**
**ఏ స్థాయిలో ఉన్నా.. కొడంగల్ బిడ్డనే!**
**నేను డెవలప్ చేస్తే.. రౌడీలపట్నంగా మార్చారు**
**దమ్ముంటే రండి.. ఎవరేం చేశారో తేలుద్దాం**
**కేటీఆర్, పట్నంలకు రేవంత్ ఛాలెంజ్**

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## కరోనాపై.. కఠినంగా!

### పోలీసులకు హైకోర్ట్..!

హైదరాబాద్, తొలివెలుగు:
తెలంగాణలో కరోనా పరిస్థితిపై హైకోర్టులో విచారణ జరిగింది. రాష్ట్రంలోకరోనా నిబంధనలు కఠినతరం చేయాలని జీహెచ్‌ఎంసీ అధికారులు,పోలీసులకు హైకోర్టు ఆదేశాలుజారీ చేసింది. ప్రభుత్వం తరుపున ఏజీ తమ వాదనలు విని పించారు. హెల్త్ డైరక్టర్ శ్రీనివాసరావు కోర్టుకు నివేదిక సమర్పించారు. ఇంటింటి సర్వే చేస్తున్నామని..జ్వరం ఉన్నవారిపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నామని నివేదికలో తెలిపారు. మూడు రోజుల్లోనేలక్ష78వేల మంది జ్వర బాధితులను గుర్తించామని అన్నారు. వారికి మెడికల్ కిట్లు కూడా

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

తొలి వెలుగు www.tolivelugu.com

బుధవారం, 26 జనవరి 2022

## 12 కోట్లు.. హుష్ కాకీ

హైదరాబాద్, తొలివెలుగు: మహేష్ కో–ఆపరేటివ్ బ్యాంక్ సర్వర్ పై సైబర్ కేటుగాళ్లు ఎటాక్ చేశారు.రంగంలోకి దిగిన సైబర్ క్రైమ్ పోలీసులు కేసు దర్యాప్తు మొదలుపెట్టేశారు. బ్యాంక్ హోఖాతాలోని 12.4కోట్ల సొమ్ము ఇతర ఖాతాల్లోకి మళ్లించినట్లు పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం సైబర్ నేరగాళ్ల కోసం గాలిస్తున్నారు. ఇప్పటికే అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. సూపర్ అడ్మిన్ యూజర్ ఐడీ, పాస్‌వర్డ్‌చోరీ చేసి లాగిన్‌అయ్యి, బ్యాంకు చెస్ట్ ఖాతాలోని 12.4 కోట్లను మూడు ఖాతాల్లోకి మళ్లించినట్లుపోలీసులు గుర్తించారు.కొందరు స్థానికుల సహకారంతో సైబర్ చిటర్స్ సిటీలోని సిద్ధి అంబర్‌బజార్, అత్తాపూర్‌ల్లో ఉన్నమహేష్ బ్యాంకుల్లో మూడు కరెంట్ ఖాతాలు తెరిచినట్లు కూడా పోలీసులు గుర్తించారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఇదేనా బంగారు తెలంగాణ?

నాగర్ కర్నూల్, తొలివెలుగు: పేరుకే బంగారు తెలంగాణ నినాదం. కానీ ప్రజల పరిస్థితి హీనాతి హీనం.అందుకు నిదర్శనం ఇదే. నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేటపట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి గేటు వద్ద ఓ చెంచు మహిళ ప్రసవించింది.బల్మూర్ మండలంలోని బాణాల గ్రామానికి చెందిన నిమ్మల లాలమ్మ మంగళవారం ఉదయం కరోనా పరీక్షలు చేయించుకోవడంతో పాజిటివ్ గా నిర్ధారణ అయ్యింది. దీంతో పిపి కిట్లు లేవని ఏదైనా ఇతర ఆసుపత్రులకు లేక జిల్లా ఆసుపత్రికి తీసుకెళ్లాలని వైద్యులు సూచించడంతో, నిండు గర్భిణీని తీసుకెళ్లి గేటు వద్ద ఉంచేశారు.అదే సమయంలో ఆమెకునొప్పులు ఎక్కువ అయ్యాయి. అప్పటికీ వైద్యులు, సిబ్బంది ఎవరు కనికరించకపోవడంతో ఆమెతో పాటు వచ్చిన కొంతమంది గేటు వద్ద ఆమెకు పురుడు పోశారు.ఈ విషయం తెలుసుకున్న వైద్య సిబ్బంది పాపను వేరు చేసి ఆసుపత్రిలోకి తీసుకెళ్ళి చికిత్స ప్రారంభించారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## బీజేపీ నేతల అరెస్ట్.. ఉద్రిక్తత..!

విజయవాడ, తొలివెలుగు: ఏపీరాజకీయాల్లో కేసినో యుద్ధం కొనసాగుతోంది. ఓవైపు టీడీపీ, వైసీపీ మధ్య మాటల యుద్ధం ఓ రేంజ్ లో కొనసాగుతుంటే..సీన్‌లోకి బీజేపీకి కూడా ఎంటర్ అయింది. బీజేపీ రాష్ట్రఅధ్యక్షుడు సోము వీర్రాజుపార్టీ నేతలతో కలిసి గుడివాడ వెళ్లేందుకు ప్రయత్నించారు. అయితే.. పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. సోము వీర్రాజు, విష్ణువర్ధన్ రెడ్డి,సీఎం రమేష్‌సహా పలువురునేతలను పోలీసులు నందమూరు దగ్గర అడ్డుకున్నారు. అయితే.. వాహనాల నుంచి దిగిన నేతలుకాలినడకను అక్కడికి వెళ్లేందుకు చూశారు.కానీ.. కలవ పాముల దగ్గర మరోసారి పోలీసులు వారినిఅడ్డుకుని బలవంతంగా వాహనాల్లోకి ఎక్కించి ఉంగుటూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బీజేపీ నేతలు దాదాపు మూడు కిలోమీటర్ల మేర పోలీసు వలయాలను ఛేదించుకుని నడిచారు.అదనపు బలగాలతో పోలీసులు.. కలవపాముల దగ్గర వారిని అదుపులోకి తీసుకున్నారు. **పూర్తి కథనం..** https://tolivelugu.com/

## జగన్.. వాటికే ఊ అంటారా?

అమరావతి, తొలివెలుగు: సోము వీర్రాజు ఆధ్వర్యంలో గుడివాడ వెళ్తున్న బీజేపీ బృందాన్ని అడ్డుకోవడాన్ని ఖండించారు ఎంపీ జీవీఎల్ నరసింహారావు.ఆంధ్ర సంప్రదాయాలపై నిషేధంఉందా?అని ప్రశ్నించారు.సీఎం జగన్ అర్ధనగ్నడాన్సులకు 'ఊ'.. ముగ్గుల పోటీలకు 'ఊ ఊ' అంటారా? అంటూ మండిపడ్డారు.సోము వీర్రాజు సహా ఇతర నాయకులను అరెస్ట్ చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు జీవీఎల్. కొంతమంది ఐపీఎస్ అధికారులు వైపీఎస్(వైసీపీ పోలీస్ సర్వీస్)గా పనిచేస్తున్నారని ఆరోపించారు. సంప్రదాయాలను కాపాడేందుకు ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## స్టేషన్ ముందు ఉద్రిక్తత

హైదరాబాద్, తొలివెలుగు: రాచకొండ కీసర పోలీస్ స్టేషన్ ముందు ఉద్రిక్తం వాతావరణం నెలకొంది. తమకు న్యాయం చేయాలని డెడ్ బాడీతో పోలీస్‌స్టేషన్‌ముందు బైఠాయించారు బాధితకుటుంబ సభ్యులు. రెండురోజుల క్రితం బైక్‌పై వెళ్తున్నమనోజ్(20) అనే యువకుడు రోడ్డుప్రమాదంలో అక్కడికక్కడే మృతిచెందాడు.యాక్సిడెంట్‌కు కారణం అయిన వ్యక్తిపై బాధితుని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఘటనజరిగి రెండు రోజులు అయినప్పటికీ.. పోలీసులు నిందితున్ని అరెస్ట్ చేయకుండా..వారికి సహకరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. తమకు న్యాయం చేయాలని మృతుని బంధువులు ఆందోళనకు దిగారు. రాజకీయ నాయకులకు భయపడి పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అయితే.. ఈ యాక్సిడెంట్ కు కారణం అయిన వ్యక్తి అధికార పార్టీకి చెందిన ఓ ఎంపీకి సన్నిహితుడు కావడంతో.. నిందితున్ని అరెస్ట్ చేయడానికి పోలీసులు భయపడుతున్నారని ఆరోపిస్తున్నారు మృతుని బంధువులు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## కొట్లాడి తెచ్చుకుందాం..!

మహబూబాబాద్,తొలివెలుగు: కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో కొట్లాడే ఉద్యోగాలు తెచ్చుకుందామని టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి బెల్లయ్య నాయక్ నిరుద్యోగులకు పిలుపునిచ్చారు. నోటిఫికేషన్ విడుదల చేయలేదని మహబూబాబాద్ జిల్లాలో ముత్యాల సాగర్ ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని ఆయనఅన్నారు.దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని.. బాధిత కుటుంబానికి కోటి రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడవద్దని ఆయన కోరారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## 3 లక్షల దిగువకి..!

ఢిల్లీ, తొలివెలుగు: దేశంలో కరోనా మూడు రోజుల నుంచి తగ్గుముఖం పడుతోంది. వరుసగా మూడు లక్షలకు పైగా నమోదైన కేసులు ఇప్పుడు దిగుతూవస్తున్నాయి.వారంతరువాతమూడులక్షలకు దిగువకు వచ్చాయి. ఈ రోజు 2,55,874 కేసులు నమోదయ్యాయి. దీంతో మొత్తం కరోనా బాధితుల సంఖ్య 3,97,99,202కి చేరింది. అటు.. కొత్తగా ఈ వైరస్ ధాటికి 614 మంది బలయ్యారు. దేశంలో కరోనా మరణాల సంఖ్య 4,90,462కి పెరిగింది.





ప్రాణాలు మింగేస్తున్నరాక్షస జీవో

ఈసారి వరంగల్ జిల్లా ఉపాధ్యాయుడు

టీచర్ల చావులతోనూ.. కరగని కేసీఆర్ సర్కార్!

అనారోగ్యం.. ఆపై బదిలీ.. నిండుప్రాణం బలి

# . జీవో 317కు.. మరో టీచర్ బలి

వరంగల్, తొలివెలుగు:

జీవోనెం.317 ఉద్యోగుల పాలిట యమపాశంలామారింది. తాజాగా మరోఉపాధ్యాయుడు పురుగులు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన వరంగల్ జిల్లాలో చోటుచేసుకుంది.నర్సంపేట మండలం చంద్రయ్యపల్లికి చెందిన ఉప్పుల రమేష్ ఖానాపురం మండలం ధర్మారావుపేట దగ్గర బాలు తండాలో టీచర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. తాజాగా బదిలీ ప్రక్రియలో భాగంగా ఆయన ములుగు జిల్లా మల్లంపల్లికి వెళ్లాల్సి వచ్చింది. కుటుంబాన్ని వదలి అక్కడికి వెళ్లడం రమేష్‌కి ఇబ్బందిగా మారింది.ఆరోగ్యం కూడా సహకరించలేదు.దీంతో.. మనస్తాపానికి గురైనరమేష్ సోమవారం స్కూల్ దగ్గరే పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.వెంటనేస్పందించిన కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించినా ఉపయోగం లేకపోయింది. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు.దీంతో రమేష్ కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఈ ఘటనపై మాట్లాడిన బాధిత కుటుంబ సభ్యులు..ఈ బదిలీ ప్రక్రియే రమేష్ ప్రాణాలను హరించిందని ఆరోపిస్తున్నారు. అసలే అంతంత మాత్రంగా ఉన్నఆరోగ్యంతో కుటుంబానికి దూరంగా ఉద్యోగానికి వెళ్లాలనే ఆలోచనతో రమేష్ లోలోపల కుమిలిపోయాడని స్థానికులు చెబుతున్నారు.కుటుంబ సభ్యుల ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.కాగా..జీవో నెం. 317 రాష్ట్రంలో వివాదాస్పదం అవుతోంది. ఇప్పటికే చాలా మంది ఉద్యోగులు ఆత్మహత్య చేసుకున్నారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## అధ్యక్షుడి నోట.. బూతు మాట!

వాషింగ్టన్, తొలివెలుగు: అమెరికా అధ్యక్షుడు జో బైడన్ విలేకరులపై మరోసారి తీవ్రస్థాయిలో మండిపడ్డారు.అసభ్య పదజాలాన్నివాడుతూ వివాదంలో చిక్కుకున్నారు.వాషింగ్టన్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ధరల పెరుగుదలపై ప్రశ్నించిన ఓరిపోర్టర్‌పై నోరు పారేసుకున్నారు.అధిక ద్రవ్యోల్బణం వల్ల మిడ్‌టర్మ్ ఎలక్షన్స్ ఫలితాలపై ప్రభావం పడుతుందా అని ఫాక్స్ న్యూస్ ప్రతినిధి పీటర్ దూసీ అడిగారు. దీంతో బైడన్ బూతు రాగాలు మొదలెట్టేశారు. ద్రవ్యోల్బణం పెరగడం లాభమే అవుతోంది కానీ.. నష్టం ఎలా అవుతోందని తిరిగి ప్రశ్నలు వేస్తూ.. స్టుపిడ్ సన్ ఆఫ్ ఎ..' అంటూ విరుచుకుపడ్డారు. బైడన్ మాట లకు అక్కడ ఉన్నవారంతా ఒక్కసారిగా షాక్ కి గురయ్యారు. అయితే.. అమెరికా అధ్యక్షుడి వ్యాఖ్యలు కెమెరా, మైక్రోఫోన్లలో రికార్డ్ అయ్యాయి. బైడన్ చేసిన ఈ అభ్యంతరకర వ్యాఖ్యలపై వైట్ హౌస్

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## కేసీఆర్‌ను..తరిమికొడతాం!

హైదరాబాద్, తొలివెలుగు:

నిజాంను తరిమికొట్టిన తెలంగాణ సమాజం..కేసీఆర్‌ను తరిమికొట్టే రోజు దగ్గర్లోనే ఉందన్నారు ఎమ్మెల్యే రాజాసింగ్.ఎంపీ అరవింద్ పై టీఆర్ఎస్ శ్రేణులు చేసిన దాడిని ఆయన ఖండించారు. ప్రజాప్రతినిధిగా ప్రజల్లోకి వెళ్లడం రాజ్యాంగం కల్పించిన హక్కని గుర్తు చేశారు. రాష్ట్రంలో రాజ్యాంగాన్నిపక్కనబెట్టిటీఆర్ఎస్ అధినేత ఇతర పార్టీల నేతలను భయపెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు.రాష్ట్రంలోప్రభుత్వం శాంతి భద్రతలను పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు రాజాసింగ్. టీఆర్ఎస్ నాయకుల అవినీతి, అక్రమాలు నిత్యకృత్యమయ్యాయని ఆరోపించారు.దాడులకు పాల్పడుతున్న టీఆర్ఎస్ కార్యకర్తలను పోలీసులు పట్టించుకోకుండా ఉండడందారుణమన్నారు.పైగా దాడులు వాళ్లు చేస్తే... బీజేపీ కార్యకర్తలపై కేసులు నమోదు చేయడం దురదృష్టకరమని మండిపడ్డారు.



**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## కాంగ్రెస్‌కు భారీ షాక్..!

లక్నో, తొలివెలుగు: ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది.ఆ రాష్ట్ర ప్రముఖనేత, కేంద్ర మాజీ మంత్రి ఆర్పీఎన్ సింగ్.. కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పారు. ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో కాషాయ కండువా కప్పుకున్నారు.దీనికి ముందు కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీకి ఆయన రాజీనామా లేఖను పంపారు.దేశానికి,ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని లేఖలో పేర్కొన్నారు.కొత్త రాజకీయ జీవితాన్ని ప్రారంభిస్తున్నట్లు సింగ్ ట్విట్టర్ లో రాసుకొచ్చారు.అయితే ఆర్పీఎన్ సింగ్.. ఝార్ఖండ్‌లో కాంగ్రెస్ వ్యవహారాల బాధ్యులుగా ఉన్నారు. ఆ రాష్ట్రంలో జేఎంఎంతో కలిసి..కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది.అయితే..ఎన్నికల్లో తన సన్నిహితులకు టికెట్ నిరాకరించడమే.. సింగ్ పార్టీని వీడేందుకు కారణమని రాజకీయ వర్గాలు చెప్పుకుంటు

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## హమాలీలుగా బహుజన గ్రాడ్యుయేట్లు

హైదరాబాద్, తొలివెలుగు:

ఇందుకేనా తెలంగాణ సాధించుకుంది!

తెలంగాణ దుస్థితిపై ఆర్ఎస్ ప్రవీణ్ నిప్పులు

నమ్మి నానపోస్తే పుచ్చిబుర్రలు అయినట్టుగా తెలంగాణ రాష్ట్ర ప్రజల పరిస్థితి మారిందని అన్నారు బీఎస్పీ స్టేట్ కో–ఆర్డినేటర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.కొట్లాడి సాధించుకున్న రాష్ట్రంలో ఆకలి చావుల ఆర్తనాదాలు ఇంకా వినిపిస్తునే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.డిగ్రీలు, పీజీలు చదివి ఉద్యోగాలు రాక యువత హమాలీ పనికి పోతోందనిఅన్నారు. వరంగల్ జిల్లాఏనుమాములమార్కెట్లో దాదాపు 1500మంది గ్రాడ్యుయేట్లు హమాలీలుగా పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బస్తాకు మూడు రూపాయల చొప్పున కూలీపనికి వెళ్తున్నారని అన్నారు. ఎంత చదువు చదివినా చివరకు పత్తి, మిర్చి బస్తాలు మోయాల్సిన పరిస్థితి విద్యార్థులకు పట్టించిన పాపం సీఎంకు తగులుతుందని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఇంతకన్నా ఎక్కువ మనకు ఏం ఒరగదని ఎద్దేవా చేశారు. ఇటువంటి పరిస్థితులు మారాలంటే బహుజన పార్టీ అధికారంలోకి రావాలని అన్నారు. బహుజన రాజ్య స్థాపనలో ప్రతీఒక్కరు భాగస్వాములు కావాలని యువతకు పిలుపునిచ్చారు.కేసీఆర్‌ప్రభుత్వంలో నిరుద్యోగులకునిరీక్షణ తప్పట్లేదని మండిపడ్డారు.మన బంగారు భవిష్యత్తును మనమే నిర్మించుకోవాలని అన్నారు ఆర్ఎస్పీ.రాష్ట్రవ్యాప్తంగా గ్రామగ్రామాన నీలి జెండాను ఎగరవేయాలని పిలుపునిచ్చారు. బహుజన రాజ్య ప్రతిష్ఠాపన కోసం యువత కలిసి రావాలని ట్వీట్ చేశారు ఆర్ఎస్పీ.



**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## పైసా సాయం లేదు..!

మేడ్చల్, తొలివెలుగు: కేంద్రంలోని బీజేపీ హైదరాబాద్‌కు పైసా సాయం కూడా చేయడం లేదని తెలంగాణ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. స్కైవేల నిర్మాణానికి రక్షణ శాఖ భూములు కావాలని ఏడేళ్లుగా అడుగుతున్నా..కేంద్రంస్పందించడం లేదని విమర్శించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పర్యటించిన మంత్రి కేటీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు.స్కైవేల నిర్మాణానికి కేంద్రం భూములు ఇస్తే..

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# ఇంతకీ బడి ఉన్నట్టా.. లేనట్టా?

థర్డ్ వేవ్ దెబ్బకు మళ్లీ ఆటంకం

అటకెక్కిన చిన్నారుల చదువులు

తెలంగాణ సర్కార్ నిర్ణయమేంటి?

ఆన్ లైనా..ఆఫ్ లైనా..ఎలా?

నిర్ణయం..తల్లిదండ్రులదే !

ఫిబ్రవరి మొదటివారం నుంచీ..!





హైదరాబాద్, తొలివెలుగు:

కరోనా మహమ్మారితో ప్రపంచ దేశాలు వణికిపోతున్నాయి. విపరీతంగా పెరుగుతున్న కరోనా కేసులతో భారత ప్రభుత్వం అప్రమత్తం అయింది.అందులో భాగంగా దేశ వ్యాప్తంగాబూస్టర్ డోస్‌ను కూడా ప్రవేశపెట్టింది. మొదటగా వృద్ధులకు. ఫ్రంట్ లైన్ వారియర్స్‌కు అందించాలని నిర్ణయించింది. మరోవైపు కరోనాను ఎదుర్కొనేందుకు రాష్ట్ర సర్కారు కూడా నివారణచర్యలు చేపట్టింది. అందులో భాగంగా సంక్రాంతి పండగకు ముందుగానే విద్యాసంస్థలకుసెలవులుప్రకటించింది.అయితే..ఇప్పుడు మళ్లీ బడులను తెరిచే యోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. కరోనా పరిస్థితుల కారణంగా ఈ నెల 30వ తేదీ వరకు సెలవులను పొడిగించి విద్యాసంస్థలను మూసివేసింది ప్రభుత్వం. కరోనా కారణంగా సీరియస్ కేసులు లేకపోవడంతో పాటు.. త్వరలోనే తగ్గుముఖం పట్టే అవకాశం కూడా ఉందని వైద్య ఆరోగ్యశాఖ అంతర్గత అంచనాలను ప్రభుత్వానికి అందించినట్టు తెలుస్తోంది. దీంతో మళ్లీ ప్రత్యక్ష తరగతులను మొదలుపెట్టాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. వీలుంటే ఈ నెల 31వతేదీనుంచి ప్రారంభించేలాప్రయత్నాలు చేస్తోంది..లేకుంటే మరోవారంపాటు సెలవులు పొడిగించి..ఫిబ్రవరి రెండో వారం నుంచి ప్రత్యక్ష తరగతులు జరపనున్నట్టు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. అయితే.. ప్రత్యక్ష తరగతులకు రావాలా? ఆన్ లైన్ ఎంచుకోవాలా? అనేది తల్లిదండ్రులకు స్వేచ్ఛ ఇచ్చే అవకాశం ఉందని చెప్తున్నారు అధికారులు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/